యోగా డిప్లమో కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తు గడువు పెంపు

రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సుజాత

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీలో యోగా అండ్ ఫిట్నెస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగా డిప్లమో కోర్సు (6 నెలల వ్యవధి)లో ప్రవేశానికి ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఈ నెల 15వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్టు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. సుజాత శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు ఫీజు రూ.5 వేలు కాగా, వర్సిటీలో ఇతర కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఫీజులో 30 శాతం రాయితీ ఉంటుందన్నారు. వర్సిటి వెబ్సైట్ నుంచి దరఖాస్తు పొంది, రిజిస్ట్రార్ పేరిట రూ.200 ఆన్లైన్లో చెల్లించిన ఫీజు రసీదు, పదోతరగతి, ఇంటర్మీడియట్ అర్హత సర్టిఫికేట్లు, కుల, ఆధార్ ధృ వీకరణ జిరాక్స్ కాపీను జతపర్చి వర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో అందజేయాలన్నారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నెంబరు 9603699414కు సంప్రదించాలన్నారు.

విశాలాంధ్ర
శ్రీకాకుళం
పేజి నెం. 9
శనివారం 7, సెప్టెంబర్ 2024

రాజమండ్రి రోడ్డు ప్రమాదంలో కాశీబుగ్గ విద్యార్థి మృతి

విశాలాంధ్ర-పలాస: రాజమండ్రి దివాన్ చెరువు జాతీయ రహదారిపై గురువారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కాశీబుగ్గకు చెందిన రెండో ఏడాది చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థి రోణంకి ప్రవీణ్ కుమార్ (20) తో పాటు అతని స్నేహితుడు చింత కార్తీక్(19) అక్కడికక్కడే మృతి చెందారు. కాశీబుగ్గలో నివాసం ఉంటున్న తల్లిదండ్రులు రోణంకి త్రోయదాస్, సరస్వతిల ఇంటికి ప్రవీణ్ కుమార్ అక్క చరిస్మా ఏడాది కుమార్తె జన్మదిన వేడుకలను జరుపుకునేందుకు హైదరాబాదు నుండి కాశీబుగ్గ వచ్చారు. ఈ వేడుకలను ప్రవీణ్ కుమార్ చూడలేకపోయారు. అక్క తన కుమార్తెతో పాటు తిరిగి హైదరాబాద్ వెళ్లేందుకు పలాసలో ట్రైన్ ఎక్కి వెళ్తుండగా రాజమండ్రి రైల్వే స్టేషన్ లో అక్కను కలిసేందుకు స్నేహితుడు చింత కార్తీక్ తో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వెనుక నుండి లారీ అతి వేగంగా బలంగా ఢీకొండంతో ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారు. వారి శరీర భాగాలు రోడ్డుపై చెల్లాచేదురవడం తో చూపురులను లో భీతిగొల్పింది. ఈ సంఘటనపై రాజమండ్రి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రవీణ్ కుమార్ మృతి చెందడంతో స్వగ్రామం కాశీబుగ్గలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

ప్రమాదబాదితునికి లాస ఫౌండేషన్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-సంతబొమ్మాలి: మండలం కొల్లుపాడు పంచాయతీ, కొల్లిపాడు గ్రామానికి చెందిన రోజుకూలి, ట్రాక్టర్ డ్రైవర్, రెయ్యి దానేస్ కు ప్రమాదంలో చేయి విరిగిపోయి నందున లక్కీవలస, కొల్లిపాడు పంచాయతీలకు చెందిన లాసఫౌండేషన్ ప్రతినిధులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రమాదంలో గాయపడిన దానేసుకు ఇప్పటికే రెండులక్షల 50వేలు రూపాయిలు ఆసుపత్రిఖర్చులయ్యాయని, వైద్యంకోసం ఎటువంటి ఆర్థిక స్తోమతలేనందు వలన, మందులు కొనుగోలుకు డబ్బులులేక పోవడంతో, లాస ఫౌండేషన్ ప్రతినిధులు పట్నాన మన్మధరావు, పట్నాన చక్రధరరావు రూ.10వేలు అందజేశారు. లాస ఫౌండేషన్ ఆర్థిక సహాయంపట్ల గ్రామస్తులు, ఆ సంస్థ ప్రతినిధులకు, పరిసర ప్రాంతాల ప్రజాప్రతినిధులు, ప్రజలు అభినందించారు.

రీజినల్ బెస్టు టీచర్స్ అవార్డు గ్రహీత లయన్ డా॥ ఎం.కె మిశ్రో

విశాలాంధ్ర-ఎల్ఎన్పేట : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ రీజినల్ చైర్పర్సన్ వి.వి రంగనాధ్,లయన్స్క్లబ్ నరసన్నపేట చైర్మన్ రమణసాహు క్లబ్ ప్రతినిధులు శ్రీకాకుళం లయన్స్ క్లబ్ మెంటార్ నటుకుల మోహన్ ద్వారా రీజినల్ బెస్టు టీచర్ అవార్డును లయన్ డా॥ఎం.కె మిశ్రో నరసన్నపేటలో అందుకున్నారు. ఈ అవార్డును లయన్ డా॥మిశ్రోతో పాటు ఉపాధ్యాయులు టి.ఉపేంద్ర (ఎస్జిటి)కె.లక్ష్మణరావు (పిఇటి) ఎస్.రామరాజు (పిఇటి)లు అందుకున్నారు.

కాలువలులేక వీధుల్లోనే మురికి నీరు

విశాలాంధ్ర-జలుమూరు: చాలా గ్రామాల్లో వీధుల్లో మురికి నీరు పోయే కాలువలు లేక మురికి నీరు వీధి రోడ్లపై ప్రవహించడం అనేక వ్యాధులు ప్రబలుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. సారవకోట మండలం సత్రం గ్రామంలో కాలువలు లేక ఇంటిలో వినియోగిస్తున్న నీళ్లు ప్రవహిస్తుండడంతో అనేక అనర్థాలు వస్తున్నాయని స్థానికులు తెలిపారు. మండల కేంద్రం సారవకోట ప్రధాన రహదారి ఇరువైపుల గల ప్రొఫెషనల్ కాలనీలకు నేటి వరకు కాలువలు లేకపోవడం ప్రజలు అనేకఇబ్బందులు పడుతున్నారు. అధికారులు పాలకులు పరిశీలించి కాలువలు ఏర్పాట్లకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరారు.

"మా సేవలు గుర్తించి రెగ్యులర్ చేయాలి"

విశాలాంధ్ర-టెక్కలి: మండల కేంద్రంలో స్థానిక జిల్లా ఆసుపత్రి లో పనిచేస్తున్న స్టాఫ్ నర్సుల సేవలను గుర్తించి మమ్మల్ని వెంటనే రెగ్యులర్ చేయాలని శుక్రవారం ఆసుపత్రి ఆవరణంలో నర్సులు నిరసన చేస్తూ, డిమాండ్ చేశారు. 2011 సంవత్సరం నుంచి ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సులుగా విధులు నిర్వహిస్తున్న తమను రెగ్యులర్ చేయాలంటూ నినాదాలు చేశారు. కరోనా వంటి పరిస్థితుల్లో మా ప్రాణాల కోసం, మా కుటుంబాలు కోసం లెక్కచేయకుండా సేవలను అందించామని అన్నారు. ఇంత చేసిన తమకు మాత్రం ఉద్యోగ భద్రత కరువైందని అన్నారు. తమ సేవలను గుర్తించి తగిన గుర్తింపును ఇవ్వకుండా ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులను రెగ్యులర్ చేయాలని కోరారు.

విద్యార్థులు పర్యావరణహిత వినాయక విగ్రహాలు తయారి

విశాలాంధ్ర-కవిటి: మండల కేంద్రమైన కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పర్యావరణ హిత వినాయక విగ్రహాలు తయారి చేశారు. సుమారు వందమంది విద్యార్థులు మట్టి గణపతులను తయారుచేసి వినాయక విగ్రహాలు విద్యార్థుల ఇంటివద్ద పూజలు నిర్వహిస్తారని ప్రధానోపాధ్యాయుడు మల్లేశ్వర రావు తెలిపారు. మట్టి గణపతి ని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాల నిర్వహణ పై అధికారులతో సమీక్ష

విశాలాంధ్ర-టెక్కలి: వినాయక చవితి ఉత్సవాల నిర్వహణపై శుక్రవారం టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఇన్చార్జ్ ఆర్డిఓ సుదర్శన దొర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వినాయక ఉత్సవాల నిబంధనలను వివరించారు. వినాయక చవితి ఉత్సవాలు ఎదుటి వారికి ఇబ్బందులు కలగకుండా నిర్వహించుకోవాలని అన్నారు. మట్టితో తయారు చేసిన విగ్రహాలను ఉపయోగించే విధంగా చూసుకోవాలనే సూచించారు. పెద్ద శబ్దాలతో లౌడ్ స్పీకర్లు ను వినియోగించకూడదని, స్పీకర్లను 6:00 గంటల నుండి రాత్రి 10:00 వరకే వినియోగించుకోవాలన్నారు. వినాయక ఉత్సవ కమిటీ వారు ముందుగానే అనుమతి తీసుకోవాలని తెలిపారు. మండపాలు వద్ద అగ్ని ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి రోజు మండపం వద్ద తప్పనిసరిగా రాత్రి సమయంలో కమిటీ సభ్యులు ఉండాలని సూచించారు. రాత్రి 10 కల్లా వినాయక విగ్రహ నిమజ్జనం పూర్తి చేసుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరిగేలా చూసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. సమావేశంలో తహసిల్దార్ దిలీప్ చక్రవర్తి, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, స్టేషన్ సిబ్బంది, సిబ్బంది ఉన్నారు.

మట్టి గణపతినే పూజిద్దాం

కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

- రికార్డు స్థాయిలో 30వేల మట్టి విగ్రహాలు పంపిణీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రజలకు పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక ఏడు రోడ్ల కూడలి వద్ద మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ శ్రీకాకుళంలో ఏడు రోడ్ల కూడలి, మిల్లు జంక్షన్, పాత బస్టాండ్ తోపాటు శ్రీకాకుళం నియోజకవర్గంలో 12 ప్రదేశాలలో శుక్రవారం 30వేలు మట్టి గణపతి విగ్రహాలు, వినాయక వ్రతకల్పం (పుస్తకం) పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా ప్రజలకు పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పంపిణీ చేశారు. నగరంలోని ఏడురోడ్ల జంక్షన్, సూర్యమహల్, రామలక్ష్మణ, డే అండ్నైట్, పాతబస్టాండ్, 80 ఫీట్ రోడ్ జంక్షన్, బలగ జంక్షన్తో పాటు రూరల్ మండలంలోని సింగుపురం, సిలగాం సింగువలస, గారలోని శ్రీకూర్మం, గార, కళింగపట్నం తదితర ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. సిక్కోలు చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో నియోజకవర్గంలోని అన్ని ముఖ్య ప్రాంతాల్లో విగ్రహాలు అందించడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల కష్టసుఖాల్లో ఎప్పుడూ తోడుండే గొండు శంకరే నిజమైన నాయకుడని ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టితో తయారు చేసిన గణపతిని పూజించాలన్నారు. మట్టి గణపతితో వినాయక చవితి విశిష్టతను పెంచేలా మనమందరం సమిష్టిగా కృషి చేయాలని, సహజ రంగులతో తయారు చేసిన మట్టి వినాయకుని విగ్రహాలను పూజించాలన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ లో జిప్సం, గంధకం, మెగ్నీషియం వంటి హానికర రసాయనాల వలన నీరు కాలుష్యం అవుతుందని, ఆ నీటిని మనం వినియోగించడం ద్వారా ఊపిరితిత్తులతో పాటు చర్మ, రక్త, కంటి సంబంధిత వ్యాధులు ఇతర సమస్యలు వస్తాయన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ విగ్రహాల తయారీకి సహజ సిద్ధమైన రంగులను, ప్రకృతి తో తయారయ్యే పత్తి, నార వంటి పదార్థాలను వినియోగించుకోవాలని పర్యావరణ పరిరక్షణ వలన రానున్న భావితరాలకు మంచి వాతావరణం అందజేయగలమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులను పూజిద్దాం-పర్యావరణాన్ని రక్షిద్దాం

ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర-నరసన్నపేట: ప్రతీ ఒక్కరూ మట్టి వినాయకులను పూజించి, పర్యావరణాన్ని రక్షించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. శుక్రవారం కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో సి.ఎం.ఆర్ షాపింగ్ మాల్ అధినేత, మావూరి వెంకటరమణ మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను ఎమ్మెల్యే, రమణమూర్తికి అందచేశారు. ఈ సందర్భంగా రమణమూర్తి మాట్లాడుతూ మట్టి వినాయకుడుని పూజిస్తే, ప్రమాదకరమైన రసాయనాల నుండి ప్రజలు రక్షణ పొందుతారని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజానీకానికి వినాయకచవితి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సి.ఎం.ఆర్ షాపింగ్ మాల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

మట్టి ప్రతిమల పంపిణీలో ఎమ్మెల్యే ఈశ్వరరావు

విశాలాంధ్ర-రణస్థలం: మండల కేంద్రం జేఆర్ పురం సర్కిల్ ఆఫీస్ వద్ద తెలుగుదేశం సీనియర్ నాయకులు లంక ప్రభాకరరావు ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహలు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు పాల్గొని భక్తులకు గణేష్ని మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పర్యావరణ హితమైన మట్టి బొమ్మలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని, ఆ దిశగా అడుగులు వేసిన లంక ప్రభాకరరావుని అభినందించారు. ప్రతి నాయకుడు ఆ దిశగా ముందడుగు వేయాలని కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు జగన్నాథ నాయుడు, డీజీఎం ఆనందరావు, భానోజి నాయుడు పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోండి

ఎంపీడీవో చంద్రకుమారి

విశాలాంధ్ర-మెళియాపుట్టి: ప్రతి మారుమూల గిరిజన పల్లెల్లో సైతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని ఎంపీడీవో చంద్రకుమారి అన్నారు. పీఎం జన్మాన్ కార్యక్రమానికి సంబంధించి వెంకటాపురం పంచాయితి బందపల్లిలో శుక్రవారం గ్రామసభ నిర్వహించి, పీఎం జన్ ధన్, పిఎం కిషాన్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల నుంచి వస్తున్న పథకల పై ప్రజలకు అనేక అంశాలపై అవగాహన కల్పించారు. అంతకుముందు చేపడుతున్న పారిశుద్ధ్య నిర్మూలన కార్యక్రమంలో భాగంగా చాపరా, జొడూరు, సిడి పాలెం, బగడ, భరణికోట, టకోయిగాతల వలసల తదితర గ్రామాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. పై కార్యక్రమలలో ఎంపీడీవో తోపాటు ఏవో తిరుపతి పట్నాయక్ కార్యదర్శి అప్పారావు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, ప్రజలుతదితరులున్నారు.

మట్టి విగ్రహాల వాడకంపై విద్యార్థుల ర్యాలీ

విశాలాంధ్ర-సోంపేట: గణేష్ ఉత్సవాల్లో పర్యావరణానికి ఎటువంటి ఇబ్బందికరం లేని మట్టి విగ్రహాలను ప్రతి ఒక్కరు పూజించాలని ఈ మండలం బేసి రామచంద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. డ్రాయింగ్ టీచర్ దుద్ది రాము, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్పట్నాయక్ ఆధ్వర్యంలో మట్టి బొమ్మలు తయారు చేసి విద్యార్థులకు అందజేశారు. ఆ మట్టి విగ్రహాలను పట్టుకుని గ్రామ వీధుల్లో నినాదాలు చేస్తూ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ముగ్గ (పెసర) గణపతి

- ఉద్దానం యూత్ ఆధ్వర్యంలో ఈ ఏడాది కూడా వినూత్న విగ్రహం
- 2012 నుండి వినూత్న విగ్రహాలు తయారీ ఆ క్లబ్ సొంతం
- పలు అవార్డులు కైవసం చేసుకున్న శిల్పి తిరుపతి

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని బొరివంక గ్రామంలో గల ఉద్దానం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుంటారు. ఈ వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా వినాయక విగ్రహాలను పర్యావరణానికి హాని కలిగించకుండా ఇకో ఫ్రెండ్లీ వినాయకుడిని వినూత్నంగా తయారు చేయడం ఆ క్లబ్బు ప్రత్యేకత. అందులో భాగంగా ఈ ఏడాది (ముగ్గ గణపతి) పెసర విత్తనాలు వేసి నారుతో తయారుచేసిన విగ్రహాన్ని క్లబ్బుకు చెందిన ప్రముఖ శిల్పి పైరి తిరుపతి తయారు చేశారు. 2012 నుండి ఇప్పటివరకు ప్రతి ఏడాది ఇకో ఫ్రెండ్లీ వినాయకుడిని తయారు చేస్తూ వస్తున్నారు. కొబ్బరికాయలు గణపతి(2012), నలుగు గణపతి (2013),వరి నారు గణపతి(2014), వనమూలికల గణపతి (2015), పామాయిల్ గణపతి(2016), గోధుమ నారు గణపతి (2017),కొబ్బరి పువ్వుల గణపతి(2018), సుద్ధముక్కల గణపతి(2019),నల్ల జీడిపిక్కల గణపతి(2021), ఆవాలు గణపతి(2022), పసుపు కొమ్ముల గణపతి(2023) విగ్రహాలను పర్యావరణానికి హాని కలిగించకుండా సహజ వనరులతో సజీవంగా ఉండే ఈకో ఫ్రెండ్లీ వినాయకుడి విగ్రహాలను తయారు చేస్తుండడంతో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పలు అవార్డులను సొంతం చేసుకున్నారు యూత్ క్లబ్ సభ్యులు. అందులో భాగంగానే ఈ ఏడాది 2024 లో కూడా వినాయక చవితి ఉత్సవాలు భాగంగా క్లబ్ కు చెందిన శిల్పి తిరుపతి మనం తినే ఆహారం పెసలు తో నారువేసి వాటిని మొలకెత్తించి ఈ గణపతిని తయారు చేశారు.

ఆర్టీసీకి పూర్వవైభవం తీసుకొస్తాం

శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

ఆర్టీసీ బస్సును ప్రారంభిస్తున్న దృశ్యం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఆర్టీసీని పూర్వ వైభవం దిశగా నడిపించే బాధ్యత అధికారులతో పాటు ప్రతి ఉద్యోగిపై ఉందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్లో శ్రీకాకుళం నుంచి విజయనగరానికి నూతన బస్సు సర్వీసును శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ప్రగతి రథచక్రానికి సారధులు కింది స్థాయి ఉద్యోగులే అన్నారు. వారు అంకితభావంతో సేవలందించేలా చూడాల్సిన బాధ్యత అధికారులుగా మనపై ఉందన్నారు. ప్రయాణీకుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఇటీవల కొత్త బస్సులను ప్రారంభించామని వివరించారు. ఆర్టీసీని ఆదాయ వనరుగా తీర్చిదిద్దాలని, ఆర్టీసీ ఆవరణలోని ఖాళీ స్థలాల్లో కమర్షియల్ భవనాలు నిర్మాణం చేపడితే ఆర్టీసీ ఆదాయం చేకూరుతుందని చెప్పారు. గడచిన ఐదేళ్లలో ప్రజలకు దూరమైన ప్రజా రవాణా సంస్థను ప్రజలకు చేరువ చేస్తూ ప్రధాన ఆదాయ వనరుగా ఆర్టీసీని తీర్చిదిద్దుతామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా త్వరలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కూడా కల్పిస్తామన్నారు. దీనిపై విధి విధానాలను టీడీపీ అధిష్టానం రూపొందిస్తోందని వివరించారు. మహిళలకు శుభవార్త చెబుతామని చెప్పారు. ఆయనతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ డిపో మేనేజర్లు, కార్మికులు ఉన్నారు.

ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేయి మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: విఘ్నాలకు అధిపతి, గుణాలకు అధినేత, దైవశక్తుల్లో ముఖ్యుడు, పనులు సజావుగా సాగాలంటే వినాయకుడిని భక్తితో పూజించాలని ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. నగరంలోని శ్రీ శక్తి కన్వెన్షన్ భవనం వద్ద 1000 మట్టి వినాయక ప్రతిమలను డాక్టర్ సూర శ్రీనివాసరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి వినాయకున్ని పూజిద్దాం... పర్యావరణాన్ని రక్షిద్దామని పిలుపునిచ్చారు. పర్యావరణ, పరిరక్షణకు అందరూ కృషి చేయాలని కోరారు. వినాయక చవితి పండుగ ఒక ప్రత్యేకత కలిగి ఉన్న పండుగ అని పేర్కొన్నారు. ప్రకృతిలో మమేకమయ్యే పర్యావరణ సమతుల్యత కాపాడే సహజ సిద్ధమైన పూలు మొక్కలు, ఆకులతో పూజించే ఆచారం కలిగి ఉన్న పండుగ అన్నారు. మట్టి గణపతి విగ్రహాలను తీసుకుని వచ్చి ప్రతీ ఒక్కరూ పూజలు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణ లో మనం కూడా భాగస్వామ్యం కావాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, తదితర మెటీరియల్ తో తయారుచేసే విగ్రహాల వలన పర్యావరణం కాలుష్యం అవుతుందని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత గా మట్టి గణపతి విగ్రహాలను మాత్రమే పూజలు చెయ్యాలని తెలిపారు. మట్టి గణపతి విగ్రహాలను పూజించే సంస్కృతి సాంప్రదాయాలు ప్రజల్లోకి విస్తృత స్థాయిలో తీసుకొని వెళ్లాల్సిన అవసరం ఎంతయినా ఉందని పేర్కొన్నారు. అదే విధంగా విజయవాడలో వరదల నేపథ్యంలో ప్రజలకు ఆత్మస్థైర్యం కలిగించి ప్రకృతి విపత్తుల నుంచి రక్షణ కల్పించాలని వినాయకున్ని కోరుకున్నారు.

భాషా పండితుల మార్పుపై తల్లిదండ్రులు ఆగ్రహం

- చీమలవలసలో విద్యార్థుల ఆందోళన

ఎంఈఓ ను నిలదీస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఉపాధ్యాయుల సర్దుబాటు జీవో పేరిట భాషా పండితులను బదిలీ చేయడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఆధారంగా లాంగ్వేజ్ పండి ట్ ను ఇతర పాఠశాలకు పంపించడం పై నిరసన వ్యక్తం చేశారు.పని సర్దుబాటు లో భాగంగా ఎక్కువమంది పిల్లలు ఉన్న చోట కూడా ఉపాధ్యాయులను తొలగిం చి అధికారులకు ఇష్టం వచ్చిన పాఠశా లకు నియమించారు. అని నిరసన వ్య క్తం చేశారు. 63 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలో ఇద్దరు ఉపా ధ్యాయుని ఉంచడం పై తల్లిదండ్రులు శుక్రవారం పాఠశాల ఆవరణ వద్ద నిర సన వ్యక్తం చేసి అధికారులను నిర్బంధిం చారు.ఆమదాలవలస మండలం చీమల వలస గ్రామంలో గల మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం పలువురు విద్యార్థులు,తల్లిదండ్రులు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్, సభ్యులు నిరసన చేపట్టారు. పాఠశాలలో ఒక టవ తరగతి నుంచి 5వ తరగతి వరకు 33 మంది పిల్లలు ఉన్నారని, 6 7 8 త రగతిలో కలిపి 30 మంది ఉన్నారని మొత్తం పాఠశాలలో 63 మంది పిల్లలు చదువుతున్నారని గ్రామస్తులు తెలిపారు. పాఠశాలకు అప్గ్రేడ్ సమయంలో ప్రభుత్వం ఏడుగురు ను కేటాయించిందని అన్నారు. ఇందులో ఒక టీచర్ ఇటీ వలే పదవి విరమణ పొందారని అన్నారు. మిగిలిన ఆరుగురు టీచర్లలో నలు గురిని పని సర్దుబాటు పేరుతో చీమల వలస నుంచి బదిలీ చేశారని వాపోయా రు. పని సర్దుబాటు బదిలీలో వెళ్లిన నలు గురిలో ముగ్గురు పట్టణంలోని ఒకే పాఠ శాలకు వారిని నియమించటం వెనుక ఆంతర్యం ఏమిటి అని నిలదీశారు. ఆరు గురిలో నలుగురు బదిలీపై వెళ్లిపోతే ఇద్ద రు మాత్రమే తమ పాఠశాలలో ప్రస్తుతం ఉన్నారని తెలిపారు. పని సర్దు బాటులో చీమలవలస పాఠశాలకు ముగ్గురు ఎస్ జి టి ఉపాధ్యాయులను నియమించా మని ఎంఈఓ రెండు టింగు రాజు అ న్నారు. ఈ విషయమై పాఠశాల వద్ద శుక్రవారం ధర్నా చేపట్టారు. ఎంఈఓ ను నిలదీశారు. భాషా పండితులను పాఠశా లకు నియమించాలని సర్పంచ్ సనపల చల్లన్నాయుడు కోరారు. పాఠశాలలో విద్యార్థులు ఉన్నప్పటికీ సమర్థవంత మైన టీచర్లను వెయ్యక పోవడంపై అస హనం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉన్న చోట ఉపాధ్యాయులను పని సర్దుబాటు పేరుతో తొలగించడం ప్రైవేటు పాఠశాల లకు మద్దతు పలుకుతున్నట్లు ప్రభుత్వ పనితీరు కనిపిస్తుందని ఆవేదన చెందా రు. ఏది ఏమైనప్పటికీ విద్యార్థులకు సమర్థవంతమైన విద్య అందించే ఉపా ధ్యాయులను నియమించాలని తల్లి దండ్రులు ముక్తకంఠంతో కోరారు. విష యం తెలుసుకున్న ఎంఈఓ రాజు తల్లి దండ్రులకు సర్దుబాటు చేసి అధికారులకు నివేదిస్తామని అన్నారు.

కిడ్నీ రోగికి బాసటగా నిలిచిన మేమున్నాం సేవా సంఘం

మండల కేంద్రం జేఆర్పురం ఎస్ఐ చిరంజీవి చే సాయం

విశాలాంధ్ర-రణస్థలం: "మానవ సేవయే - మాధవ సేవ" అనే నినాదంతో ముందుకు వెళ్తున్న "మేమున్నాం" సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పచ్చిగుళ్ళ సాయిరాం తన సంఘం తో ఆపదలో ఉన్న అనేకమందికి మేమున్నామంటూ ఆదుకుంటున్నారు. శుక్రవారం రెండు కిడ్నీలు పాడైన ఓ ప్రైవేటు టీచర్ కి చేయూత నిచ్చి దాతృత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. స్థానిక జే ఆర్ పురం గ్రామంలో 20 సంవత్సరముల కిందట బ్రతుకుతెరువు కోసం వెస్ట్ బెంగాల్ నుంచి వివియన్, రూప టీచర్ కుటుంబం వచ్చింది. సాఫీగా సాగుతున్న వారి కుటుంబానికి రెండు సంవత్సరముల క్రిందట కిడ్నీ వ్యాధి రూపంలో ఒక మహమ్మారి దాపురించింది. అప్పటినుండి ఆ కుటుంబం ఆర్థికంగా చితికిపోయింది. దిక్కు తోచక నిస్సహాయ స్థితిలో మంచంపై పడి ఉన్న వివిఎన్ మాస్టార్ని మేమున్నాం సేవాసంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సాయిరాం వివియన్ మాస్టర్ కి డయాలసిస్ నిమిత్తం కొంత ఆర్థిక సాయం చేసి ఆదుకున్నారు. వారానికి రెండు సార్లు డయాలసిస్ చేయడానికి వారికి అంత స్తోమత లేక దాతలు కోసం ఎదురు చూస్తున్న తరుణంలో మేమున్నాం సేవా సంఘం సభ్యులు తలో చేయి వేసి కొంత మొత్తాన్ని డొనేషన్ చేసి సుమారుగా ఇరవై వేల రూపాయల మొత్తాన్ని స్థానిక జేఆర్ పురం ఎస్సై చిరంజీవి చేతుల మీదుగా వివిఎన్ మాస్టర్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. కళా వెంకటరావు, ఎస్ కే బజార్ చంద్ర శేఖర్, తోటి ఉపాధ్యాయ సిబ్బంది ఎస్.ఆనందం తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులకు న్యాయం చేయాలి

జీవో 115 తక్షణం రద్దు చేయాలి:ఔట్సోర్సింగ్ ఉద్యోగులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: నగరంలో స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాల హాస్పిటల్ వద్ద కాంట్రాక్ట్ నర్సింగ్ ఉద్యోగులు జీవో నెంబర్ 115 ని తక్షణం రద్దు చేయాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగం చేస్తున్న వారికి తక్షణం రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్టాఫ్ నర్స్ వేదవతి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అందరికీ కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్ గా ఉద్యోగాలు వచ్చిందని, గడిచిన కొన్నేళ్లుగా అవుట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తూ, కరోనా సమయంలో కూడా మా ప్రాణాలను తెగించి ఎంతోమంది ప్రాణాలు కాపాడమని, మా కుటుంబాలని సైతం పక్కనపెట్టి, హాస్పిటల్ కి వచ్చిన ప్రతి రోగిని తమ కుటుంబంగా భావించి, ఎంతో సేవ చేశామన్నారు. ఇందులో భాగంగా 13 మంది ప్రాణాలు కోల్పోయారని, వాళ్లకి ఇంతవరకు ప్రభుత్వం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మాకు న్యాయం చేసి, మాకు మా కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొత్త ధరల పట్టికలు ఏర్పాటు చేయాలి

ఆకస్మిక తనిఖీలు చేసిన ఆర్డీ భరత్ నాయక్

విశాలాంధ్ర-పలాస: సినిమా థియేటర్లు వద్ద పాత ధరలు పట్టిక మాత్రమే ఉందని, కొత్త ధరల పట్టిక ఎందుకు పెట్టడం లేదని పలాస ఆర్డీవో భరత్ నాయక్ థియేటర్ యజమానుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు.శుక్రవారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వెంకటేశ్వర, హరి శంకర్, భాస్కరరామ థియేటర్ల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సినిమా థియేటర్ల వద్ద టిక్కెట్ ధరల పట్టిక బోర్డులు సక్రమంగా లేవని, థియేటర్ల ఎదుట పాత ధరల పట్టికలు ఉండడం చూసి సంబంధిత యజమాన్యం పిలిచి ఇది సరైంది కాదని, తక్షణమే కొత్త బోర్డులు పెట్టాలని ఆదేశించారు. అనంతరం ఆయన థియేటర్లతో కల్పిస్తున్న పార్కింగ్, తినుబండారాల సాల్ట్, మరుగుదొడ్లు థియేటర్లలో సీట్లు, విద్యుత్ సరఫరా, అగ్ని మాపక నిబంధనలు పరిశీలించారు. కొన్ని థియేటర్లలో మరుగుదొడ్లు అధ్వాన్నంగా ఉండడంతో పాటు ప్రేక్షకులకు సరిపడిన విధంగా లేకపోవడాన్ని గుర్తించారు. పార్కింగ్ కు కేటాయించిన స్థలాల్లో షెడ్లు లేని విషయాన్ని గుర్తించి యాజమాన్యంకు తగు ఆదేశాలు ఇచ్చారు. థియే టర్లలో ఉన్న సౌకర్యాలు పై జిల్లా జాయింట్ కలెక్టర్ నివేదిస్తామని ఆర్డీఓ తెలిపారు. ఆయన వెంట తహశీల్దార్ బి.సత్యం రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

ఐక్యత..పట్టుదలతో అభివృద్ధి సాధిద్దాం

విశాలాంధ్ర – సోంపేట : ఐక్యత, కృషి, పట్టుదలతో యువత సామాజిక అభివృద్ధికి అంకితమై విజయాలు సాధిద్దామని పలువురు వక్తలు పేర్కొన్నారు. సోంపేటలో పట్టణ శ్రీశయన యువత శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శ్రీశయన యువత నుంచి లింగిబైరి క్రాంతికుమార్ కంచిలి గ్రామంలో గల ప్రత్యేక శ్రీకంచమ్మతల్లి ఆలయ అభివృద్ధి కమిటీ వైస్‌చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో క్రాంతి కుమార్‌ను శ్రీశయన యువత దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమ నిర్వాహకులు బీన ప్రదీప్, దూగాన దివాకర్, దూగాన శశి, బొమ్మిడి తేజ, పొడుగు మణి, పిట్ట గోపాల్, బీన నరేష్ తదితరులు మాట్లాడుతూ యువత రాజకీయాలకు అతీతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎటువంటి వ్యక్తిగత విబేధాలు, రాగద్వేషాలు లేకుండా కలసికట్టుగా సామాజిక ప్రగతికి అంకితబద్ధులం కావాలని అన్నారు. అధికారంలో ఎవరున్నా అటువంటి వారి సహకారంతో శ్రీశయన సామాజికవర్గాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ అధ్వానం.. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆగ్రహం..!

విశాలాంధ్ర – పలాస : పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా ఉందని,వారం రోజుల్లో ఆసుపత్రిలో పారిశుధ్య సమస్యలు మెరుగు పడకపోతే సంబంధిత కాంట్రాక్టర్ ను తొలగించడం జరుగుతుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష హెచ్చరించారు. శుక్రవారం పలాస ప్రభుత్వ ఆసుపత్రిని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రి ప్రాంగణం అంతా పరిశీలించగా వార్డుల నుంచి ఆసుపత్రి పరిసరాల వరకూ పారిశుధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నట్లు గుర్తించారు. రోగులు ఆసుపత్రిలో ఏ విధంగా ఉంటున్నారో అర్థం కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంబంధిత పారిశుధ్య కాంట్రాక్టర్ తో ఫోన్ లో మాట్లాడారు. పారిశుధ్య నిర్వహణకు రూ. లక్షల నిధులు ప్రభుత్వం కేటాయిస్తుందని , కనీసం పారిశుధ్య సమస్యలు పరిష్కరించకపోతే ఎలా అని ప్రశ్నించారు. వార్డులో శుభ్రత లేదని, మరుగుదొడ్ల పరిస్థితి దయనీయంగా ఉందని, ఆసుపత్రి ఆవరణ అంతా చెత్తతో నిండిపోయిందని, కనీసం చూడడానికి కూడా ఇబ్బందిగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రెండు రోజుల్లో ఈ సమస్య పరిష్కరిస్తామని సంబంధిత కాంట్రాక్టర్ వివరణ ఇచ్చారు. వారం రోజుల్లో మళ్లీ తాను ఆసుపత్రిని సందర్శిస్తానని, పారిశుధ్య సమస్యలు మెరుగుపడకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

రోగులకు సొంత క్లినిక్ లకు తరలిస్తున్నారా..!

ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న రోగులను సొంత క్లినిక్ లకు తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని, మరోసారి ఇలాంటి ఆరోపణలు వస్తే చర్యలు తప్పవని వైద్యాధికారులకు హెచ్చరించారు. దీనిపై వైద్యులు టి.పాపినాయుడు, చిన్నంనాయుడు, రఘురామ్, సుశీల, అశ్వని మాట్లాడుతూ ఇక్కడకు వస్తున్న రోగులకు ఆసుపత్రిలోనే వైద్యం అందిస్తున్నామని, సంబంధిత రికార్డులను చూపించారు. కొంతమంది వైద్యాధికారులను ఇబ్బందులు పెడుతున్నారని సూపరింటెండెంట్ టి.పాపినాయుడును ప్రశ్నించడంతో ఇక్కడ అంతా సమానమేనని, ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకోవచ్చని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే వార్డుల్లోను తిరుగుతు రోగులకు కల్పిస్తున్న సేవలు అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట టీడీపీ నాయకులు ఎం.నరేంద్ర(చిన్ని), లొడగల కామేశ్వరావుయాదవ్, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, బడ్డ నాగరాజు, అంబటి కృష్ణమూర్తి టిడిపి నాయకులు వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి చదరంగం పోటీలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర – టెక్కలి : మండలంలో పక్షుల విహార కేంద్రం తేలినీలా పురం గ్రామంలో గణేష్ నవరాత్రులు పూజలు సందర్భంగా ఈనెల 15 న(ఆదివారం) ఉదయం 9 గంటల నుండి తేలినీలా పురం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా చెస్ అసోసియేషన్ సంయుక్తంగా జిల్లాస్థాయి ఓపెన్ చదరంగం పోటీలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి సనపల భీమారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో వయోపరిమితి లేకుండా జిల్లాలోని క్రీడాకారులు ఎవరైనా పాల్గొనవచ్చును క్రీడాకారులు 9912559735 నంబర్ కు సంప్రదించవచ్చును అన్నారు. టోర్నమెంట్ కు ప్రముఖ పారిశ్రామికవేత్త కూన ఫాల్గుణరావు ఆర్థిక సహాయంతో గెలుపొందిన విజేతలకు 10,000 రూపాయలు నగదు బహుమతితో పాటు మెమొంటోలు అందజేయబడుతుందని, ఈ పోటీలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని భీమారావు కోరారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర – పలాస : పలాస–కాశీబుగ్గ జంటపట్టణాల్లో అక్రమ నిర్మాణాలు జోరుగా జరుగుతున్నాయని, దీనిపై పరిశీలించి చర్యలు తీసుకోవాలని కాశీబుగ్గకు చెందిన బీజేపీ నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం పలాస ఎమ్మెల్యే గౌతు. శిరీష, మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, ఇన్ ఛార్జ్ కమిషనర్ అప్పలరాజుకు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రోడ్లు, కాలువలు కబ్జా చేస్తు మున్సిపాలిటీ అను మతులు లేకుండా నిర్మాణాలు చేస్తున్నారని ఈ విష యమై పలు దినపత్రికల్లో వార్తలు వచ్చిన అధికారులు చర్యలు తీసుకో కపోవడం బాధాక రమన్నారు. ఎల్ఐసి కార్యా లయం వెనుక భాగంలో ఐదు అంతస్తుల భవనాన్ని అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారని. ఆ నిర్మాణం వల్ల చుట్టుప్రక్కల ఉన్న చిన్నపాటి గృహాలకు ప్రమాదంగా మారిందన్నారు. వినతిపత్రం సవర్పించిన వారిలో వైశ్యరాజు మోహన్‌రాజు, గుంట. అప్పారావు, జనార్ధనరావు, ప్రసాదరావు, షణ్ముఖరావు షాల్గొన్నారు.

'స్పీడ్ 220 సినిమా ఫ్యాన్స్ సందడి'

విశాలాంధ్ర – టెక్కలి : స్పీడ్ 220 అనే చిత్రం శుక్రవారం స్థానిక భవాని సినిమా హాల్లో విడుదల సందర్భంగా పండగ వాతావరణం నెలకొంది. విజయలక్ష్మి ప్రొడక్షన్ లో హర్ష బెళగం దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందింది. అందులో స్థానిక వ్యక్తి టెక్కలికి చెందిన కోళ్ల గణేష్ (చిన్న) హీరో కావడంతో స్నేహితులు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున చిత్రాన్ని వీక్షించటానికి వచ్చి సందడి చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తూ ఫ్యాన్స్ హంగామా చేశారు. అలాగే, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కోళ్ల బ్రదర్స్ హీరో కావడంతో పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు కూడా ఈ సినిమా రిలీజ్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. హీరో గణేష్ ఫోటోకు ఫ్యాన్స్ పాలాభిషేకం చేశారు. అనంతరం, మీడియాతో మాట్లాడుతూ ఈ సినిమా విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలిపారు. టెక్కలికి చెందిన ఒక హీరో వెండితెరపై కనిపించడం చాలా ఆనందంగా ఉందంటూ పలువురు అభినందించారు. ఈ సినిమా మంచి హిట్ కొట్టాలని, మరిన్ని సినిమాలతో ముందుకు దూసుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోళ్ల కామేష్, కోళ్ల వసంత్, కోళ్ల లవకుమార్, మండల పార్టీ అధ్యక్షుడు బగాతి శేషగిరిరావు, మల్ల బాలకృష్ణ, రెయ్యి ప్రీతిష్ చంద్ర, మామిడి రాము, దల్లి ప్రసాద్ రెడ్డి, లాడి శ్రీనివాసరావు, కోరాడ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టి కేర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిన టొయోటా కిర్లోస్కర్ మోటర్

విశాలాంధ్ర – శ్రీకాకుళం : అసాధారణమైన అనుభవాలను అందించడం ద్వారా కస్టమర్ అంచనాలను అధిగమించాలనే దాని నిరంతర ప్రయత్నంలో భాగంగా , టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) కస్టమర్‌లకు సంపూర్ణ యాజమాన్య అనుభవాన్ని అందించడానికి ఉద్దేశించిన వినూత్న కార్యక్రమం టి కేర్ ని పరిచయం చేసిందని టికేయం ప్రతినిధి శబరి మనోహర్ తెలిపారు. కస్టమర్ సెంట్రిక్ విధానం ద్వారా నడిచే, "టి కేర్", కస్టమర్ ఆనందాన్ని మెరుగుపరచడానికి మరియు దీర్ఘకాలిక సంబంధాలను పెంపొందించడానికి కంపెనీ యొక్క అంకితభావాన్ని ప్రదర్శిస్తూ సమగ్రమైన సేవలను అందిస్తుందన్నారు. ప్రీసేల్స్ నుండి ఆఫ్టర్‌సేల్స్ వరకు ప్రతిదానిని కవర్ చేస్తూ, టి కేర్ ఈ ఆఫర్‌లను ఒక ఏకీకృత బ్రాండ్‌తో అనుసంధానిస్తుందన్నారు. టీ డెలివరీ లో ట్రక్కుల ద్వారా కొత్త కార్ డెలివరీ, టి గ్లాస్ ద్వారా సమగ్రమైన కార్ డిటైలింగ్ సేవలు, టి వెబ్ పేరుతో టొయోటా వాహనాలను కొనుగోలు చేయడానికి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్, టి అసిస్ట్ ద్వారా 5 సంవత్సరాల పాటు 24/7 రోడ్‌సైడ్ సహాయాన్ని అందించడం, టి సెక్యూర్ తో అదనపు 2 సంవత్సరాల పాటు పొడిగించిన వారంటీతో, మనశ్శాంతిని అందిస్తుంది. టి స్మైల్ తో తక్కువ ఖర్చుతో కూడిన ప్రీ పెయిడ్ మెయింటెనెన్స్ ప్యాకేజీ, టి సాథ్ సర్వీస్ పార్ట్స్ సకాలంలో అందజేసి కస్టమర్‌కు చేరువయ్యేలా, టి చాయిస్ విలువైన కస్టమర్‌కు బహుళ సేవా భాగాల ఎంపిక, టి ఇన్స్పెక్ట్ ఉపయోగించిన కార్ల విక్రయం సమయంలో, యూజ్డ్ కార్ల ఫైనాన్సింగ్, టి స్పర్ష్ ద్వారా గ్రామీణ ప్రాంతాలపై దృష్టి, టి సెర్వ్ తో మల్టీబ్రాండ్ కార్ సర్వీస్ నెట్‌వర్క్ లాంటివి ఈ కొత్త కార్యక్రమం పై టొయోటా కిర్లోస్కర్ మోటర్ చేపడుతుందని చెప్పారు.

ఐతమ్‌లో ఈఈఈ విద్యార్థులకు శిక్షణ

విశాలాంధ్ర – టెక్కలి : ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో ద్వితీయ ఏడాదికి చెందిన 143 మంది ఈఈఈ విద్యార్థులకు ఎపిఎస్ఎస్సిఎంఎక్స్ లెన్స్ సెంటర్లో 'పిసిబి డిజైన్' అనే అంశంపై వారం రోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లైవ్ వైర్ సాఫ్ట్వేర్, డిజైన్ ఆఫ్ వేరియస్ సర్క్యూట్స్ ఇన్ లైవ్వైర్ సాఫ్ట్వేర్, పిసిబి-వైజ్డ్ సాఫ్ట్వేర్, పిసిబి-లేఅవుట్స్ డిజైనింగ్ వంటి అంశాల్లో శిక్షణ పొందడం వల్ల ఆయా రంగాల్లో విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఈ తరగతులను ప్రిన్సిపాల్ డాక్టర్ ఎఎస్ శ్రీనివాసరావు, ఈఈఈ హెచ్ఓడి డాక్టర్ డి విజయకుమార్, ఎపిఎస్ఎసిసి స్పోక్ డాక్టర్ బి రామారావు, ఈఈఈ కో-ఆర్డినేటర్ జి అశోక్, సిఎం సెక్షన్ కో-ఆర్డినేటర్ కెబి అనూష, ఎపిఎస్ఎస్‌టిసి శిక్షకులు సిహెచ్ సంతోష పర్యవేక్షణలో ఈ తరగతులు జరుగుతున్నాయని డైరెక్టర్ ప్రొఫెసర్ నాగేశ్వరరావు తెలిపారు.

వ్యర్థ పధార్థాలు రోడ్డుపైకి వేయరాదు

కాయగూరల వ్యాపారుల సమావేశంలో ప్రత్యేకాధికారి కవిత

విశాలాంధ్ర – నరసన్నపేట : కాయగూరల వ్యర్థ పధార్థాలను రహదారుల పైకి వేయరాదని పంచాయితీ ప్రత్యేకాధికారి, కవిత అన్నారు. శుక్రవారం స్థానిక పంచాయితీ కార్యాలయం ఆవరణలో వున్న గాంధీ కళా మండపంపై పట్టణంలో కాయగూరల వ్యాపారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా కవిత మాట్లాడుతూ కాయగూరల వ్యర్థ పధార్థాలు రహదారిపైకి, రాజుల చెరువులో వేయటం వలన ఆవులు వాటిని తిని, ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కల్పిస్తున్నాయని తెలిపారు. అంతేకాకుండా నిరంతరం రద్దీగా వుండే కాలేజీ రహదారిలో వ్యాపారులు వారి కొట్టు ముందు ప్రత్యేకంగా చెత్తను వేసే డ్రమ్మును ఏర్పాటు చేసుకొని, వాటిలో వ్యర్థాలను వేయాలని సూచించారు. అలా చేయని పక్షంలో వ్యాపారులకు జరిమానా విధిస్తామని తెలిపారు. దీనితో పాటు ప్రభుత్వ రహదారిని ఆక్రమించుకొని, వ్యాపారం చేయటం వలన రోజురోజుకి ట్రాఫిక్ సమస్య తీవ్రతరమవుతోందని, భవిష్యత్తులో ఎమ్మెల్యే, రమణమూర్తి ఆదేశాల మేరకు ఆక్రమణలను తొలగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో, బి.మధుసూధనరావు, మేజర్ పంచాయితీ ఈవో, పి.ద్రాక్షాయిణి, ఈవోపిఆర్‌డి, జి.రామకృష్ణ, మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

మైనర్లు ద్విచక్ర వాహనాలు నడిపితే చర్యలు

విశాలాంధ్ర – మందస : మైనర్లు ద్విచక్ర వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని మందస ఎస్ ఐ ఖాదర్ భాషా అన్నారు. శుక్రవారం మండలం హరిపురం లో ఎస్ ఐ ఎస్ కె ఖాదర్ బాషా వాహన చోదకులకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపడం చట్ట వ్యతిరేకమని, మోటారు వాహనాలు చట్టం కు వ్యతిరేకంగా వ్యవరిస్తే చర్యలు తప్పవని అన్నారు. వాహన చోదకులు వాహనాలు నడిపేతప్పుడు వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని హెల్మెట్ ధరించాలని సూచించారు.

మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుకుందాం

విశాలాంధ్ర – జలుమూరు : హిందువుల ప్రధాన దైవం తొలి పూజలు అందుకునే గణనాథుని పూజల కోసం శనివారం జరిగే వినాయక చవితి ఉత్సవాల కోసం వాడవాడలా గ్రామ గ్రామాన మండపాలు సిద్ధమయ్యాయి. ప్రతి గ్రామంలో ప్రతి వీధిలో పోటా పోటీగా పెద్దలు ఒకవైపు అయితే పిల్లలు మరోవైపు మండపాలు ఏర్పాటు చేసి గణనాథుని పూజించేందుకు సర్వం సిద్ధమైంది. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఎటువంటి దోషములు లేకుండా పూజలు చేపట్టవచ్చని పురోహితులు శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నందున గ్రామాల్లో వీటిని జరుపుటకు సర్వం సిద్ధం చేశారు. ఒక్కొక్క గ్రామంలో సుమారు 5 నుంచి 10 వరకు మండపాలను ఏర్పాటు చేశారు. ఉదయం నుండి పూజలు జరుపుకునేందుకు మండపాలతోపాటు వినాయకుని కూర్చుని పెట్టే స్థలాన్ని ముస్తాబులు చేస్తున్నారు. హిందువులకు ప్రథమ దేవుడు ప్రథమ పూజ కనుక అందరూ సిద్ధమయ్యారు.

పొందూరు : స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డులో శుక్రవారం శ్రీకంచి కామాక్షి విశ్వబ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో 250 వినాయక మట్టి ప్రతిమలను భక్తులకు పంపిణీ చేశారు. పర్యావరణ సమతుల్యతకు మట్టి బొమ్మలు దోహదం చేస్తాయని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహనరావు, పార్టీ నాయకులు అనకాపల్లి శ్రీరంగ నాయకులు, బాడాన శేషగిరిరావు,దండా రవికుమార్,ఆనెం పాపారావు,మద్దిల శ్రీనివాసరావు,కంచి కామాక్షి సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన సేవా సంఘానికి స్థానికులు అభినందించారు.

శ్రీకాకుళం టౌన్ : తైక్వాండో శ్రీను సైన్యం ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో మట్టి విగ్రహాలను శుక్రవారం పంపిణీ చేశారు. శ్రీకాకుళం నగరంలోని ఏడు రోడ్ల జంక్షన్ వద్ద విగ్రహాలతో పాటు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. తైక్వాండో శ్రీను సైన్యం అధ్యక్షులు తైక్వాండో నవీన్, కార్యదర్శి గౌతమ్, కోశాధికారి శీర రాజుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడు రోడ్ల జంక్షన్ వద్ద మట్టి గణపతి విగ్రహాలను ,వ్రతకల్పం పుస్తకాలను తైక్వాండో శ్రీను సైన్యం సభ్యులు

ప్రజలకి అందజేసారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో శ్రీను సైన్యం సభ్యులు వైశ్యరాజు మోహన్, తురకల సురేష్, జోగిపాటి వంశీ, దనాల రమణ, బషీరుద్దీన్, అబ్బాస్, బన్నీ, అరసవల్లి మణి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఎన్‌పేట : మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుకుందామని పాతపట్నం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయుకులు సిరిపురపు తేజేశ్వరరావు అన్నారు.హిందువులకు ప్రథమ పండగ వినాయక చవితి పండగని ప్రజలకు పిలుపు నిచ్చారు.శుక్రవారం ఎల్ఎన్‌పేట జంక్షన్ వద్ద మట్టితో తయారు చేసిన 1500 గణపతి విగ్రహాలను నియోజకవర్గంలో ఐదు మండ లాలల్లో ఉచితంగా పంపిణీ చేపట్టారు. అలాగే లక్ష్మినర్సుపేట, అన్ని ప్రాంతల్లో విగ్రహాలు అందించడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల కష్టసుఖాల్లో ఎప్పుడు తోడుండే సిరిపురపు తేజేశ్వరరావే నిజమైన నాయుకుడని ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టితో తయారు చేసిన గణపతిని పూజించాలన్నారు. మట్టి గణపతితో వినాయక చవితి విశిష్టతను పెంచేలా మనమందరం సమిష్టిగా కృషి చేయాలని,సహాజ రంగులతో తయారు చేసిన మట్టి వినాయకుని విగ్రహాలను పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షడు వాన వెంకటరమణ, గండివలస సోమేశ్వరరావు ఐదుమండలాలు పార్టీనాయుకులు పాల్గొన్నారు.

ఆమదాలవలస : పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలని పూజించాలని అమ్మ దేవస్థానం నిర్మాణకర్త శ్రావణ్ కుమార్ అన్నారు. మూడు రోజులుగా మట్టి వినాయక విగ్ర హాలను ఉచితంగా అందిస్తూ శుక్రవారం మండలం లోని తోగారాం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రభుత్వ జూనియర్ కళా శాల విద్యార్థులకు ఆమదాలవలస మండలం చీమలవలస అమ్మ దేవస్థానం నిర్మాణకర్త శ్రవణ్ కుమార్ ఆధ్వర్యం లో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు మట్టి వినాయకుని కి పూజలు చేసి పర్యావరణాన్ని పరీక్షించుకోవాలని పిలుపునిచ్చారు. గత మూడేళ్లుగా ఈ మట్టి విగ్రహాలు పంపిణీ కార్యక్రమం చేపడుతున్నా మని ప్రతి ఏడాది 20వేల విగ్రహాలు పంపిణీ చేస్తున్నామని అదేవిధంగా ఈ ఏడాది కూడా 20వేల మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చల్లమనాయుడు, సనపల కృష్ణారావు తో పాటు గ్రామ స్తులు అమ్మ దేవస్థానం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టెక్కలి : పర్యావరణ సమతుల్యాన్ని కాపాడాలని ప్రధాన ఉపాధ్యాయురాలు ఎం అనురాధ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం చాకివల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పర్యావరణ సమతుల్యాన్ని కాపాడ్డానికి పిల్లలలో పర్యావరణ పట్ల అవగాహన ఏర్పరచడానికి మట్టి వినాయక ప్రతిమలను విద్యార్థులతో తయారు చేయించారు. అనంతరం, గ్రామంలో ఊరేగింపుగా తీసుకువెళుతూ మట్టి వినాయకుడు తయారు చేయడం వల్ల ప్రయోజనాలు వివరించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన వినాయకుడు పర్యావరణానికి అత్యంత హాని చేస్తుందని అన్నారు. అందుకే తప్పనిసరిగా మట్టి వినాయకుని మాత్రమే పూజించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి జగదీశ్వరరావు,కె దాలయ్య, కె నారాయణరావు, పి చిన్నారావు, కె మురళీకృష్ణ, పి ఋషి, బగాది ఆనందరావు, ఆర్ జ్యోతి, కె సుధారాణి, సిహెచ్ భారతి, టి వైకుంఠ రావు, బి నారాయణరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మెలియాపుట్టి : మెలియాపుట్టి మండల కేంద్రంలో జనసేన పార్టీ నాయకులు మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ఆ పార్టీ పాతపట్నం నియోజకవర్గ నాయకురాలు కోరికాన భవాని నేతృత్వంలో శు క్రవారం మెళియాపుట్టి మండల కేంద్రంలో మెయిన్ రోడ్లో సుమారు వెయ్యి మట్టి విగ్రహాలను ఉచిత పంపిణీ చేయడం జరిగిందని ఆ పార్టీ మండల నాయకులు బాలరాజు తెలిపారు. మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో బాలరాజు తోపాటు బీజేపీ నాయకులు సలాన రాఘవరావు, వెంకటరావు, జనసేన పార్టీ నాయకులు సవలాపురం చంటి, సత్యనారాయణ రతో (సన్నో), గంప శ్యామ్, ఈశ్వర్ రెడ్డి, చింతల ప్రశాంత్, పిట్ట హరికృష్ణ, మురళీకృష్ణ, శోభనబాబు, యువకులు తదితరులున్నారు.

జలుమూరు : పర్యావరణ పరిరక్షణ కోసం సారవకోట మండలం అవలింగి జేబీపీ పాఠశాల వ్యవస్థాపకులు జోగు మహంతి మోహన్ గాంధీ శుక్రవారం జలుమూరు మండలం చల్లవానిపేట సత్యసాయి సేవా సంఘం ఆధ్వర్యంలో 200 మందికి మట్టి విగ్రహాలను ఉచితంగా అందజేశారు. గత 13 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మోహన్ గాంధీ తెలిపారు. ప్రతి వ్యక్తి గుర్తించి మట్టి విగ్రహాలకే ప్రాధాన్య ఇవ్వాలని ప్రజల్ని కోరారు. ఈ పంపిణీ కార్యక్రమంలో చల్లవానిపేట ప్రజలతోపాటు సత్యసాయి సేవా సంఘ సభ్యులు కన్వీనర్ ఆనెమ యోగేశ్వరరావు, పంచ రెడ్డి త్రినాధరావు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నరసన్నపేట : పట్టణంలో శుక్రవారం లయన్స్ క్లబ్ మిలీనియం ప్రతినిధులు మట్టి వినాయక ప్రతిమలను స్థానిక వైఎస్ఆర్ జంక్షన్‌లో వితరణ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు, రమణ సాహు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రతిమల వితరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ద్వారా తయారైన విగ్రహాల వాడకం వలన పర్యావరణం, సాగునీరు కలుషితమై మనిషి ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. మట్టి విగ్రహాలు వాడుకుంటే పర్యావరణాన్ని రక్షించుకోవటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి, సాయిరాం, కోశాధికారి, పొట్నూరు రమేష్, ప్రతినిధులు, పూణ్ణ రంగనాథ్, పాగోటి రాజారావు, శిల్లా రవికుమార్, బుజ్జి, నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి : పర్యావరణపరిరక్షణ కోసం మట్టిగణపతి ని పూజించాలని, దండుగోపాలపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కోతచైతన్య అన్నారు. వినాయక చవితి సందర్భంగా, ముందు రోజైనశు క్రవారం విద్యార్థులతో మట్టివినాయక బొమ్మలను తయారు చేయించారు. ఆపాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు, కే.వీరభద్రరావు సూచనలు, సలహాలు మేరకు, ప్రకృతి కలుషితం కాకుండా ఉండాలంటే మట్టి వినాయక ప్రతిమలను

విద్యార్థులు తయారు చేసారనిఆయన అన్నారు. శనివారం పూజ కోసం 68 విగ్రహాలను విద్యార్దులు వారిస్వగృహాల్లో, పూజించేందుకు తయారు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తూట భాస్కరరావు, లక్ష్మీకాంతం, తిరుపతిరావు, ఆదికేశవరెడ్డి, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధర రాజు, రవికుమార్,విజయలక్ష్మి, మార్కండేయులు, క్రిష్ణవేణి, రోజా, యమున పాల్గొన్నారు.

కొత్తూరు : పాతపట్నం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు హిందు వులకు ప్రథమ పండుగ అయిన వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మట్టితో తయారు చేయించిన 1,500 గణపతి విగ్రహాలను బీజేపీ. సీనియర్ నాయకులు సిరిపురం పాత పట్నం నియోజక వర్గంలోని ఐదు మండలాలలో స్వయంగా పంపిణీ చేశారు. కొత్తూరు లో కూడా సిరిపురం మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలను పంపిణీ చేసారు. మట్టితో తయారు చేసి పూజించడం వలన పర్యావరణానికి ఎంతో మేలు చేసిన వాళ్లమవుతామని, ప్లాస్టిక్ కృత్రిమ రంగులు ద్వారా తయారు చేసిన వినాయకుని నిమజ్జనం చేయటం వల్ల నీరు కలుస్తామయి నీటిలో జీవించిన పలు రకాల జీవజాతులకు ముప్పు వాటిల్లుతుందని. అన్నారు అనేక ఇబ్బందులు కలుగుతాయని, నీరు కలుషితమై పర్యావరణానికి హాని కలుగుతుందని, అదే మట్టితో తయారు చేసిన గణపతిని నిమజ్జనం చేయడం వలన మంచిదని వివరించారు. మట్టి వినాయక విగ్రహాల ప్రయోజనా ల పై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు కొత్తూరు లో మట్టి వినాయక పంపిని కార్యక్రమం లో బీజేపీ ముఖ్య నాయకులు వలరౌతూ ప్రసాద్ రావు .స్థానిక ఆ పార్టీ నాయకులు బురాడ భాస్కరరావు ఏస్. కోటి స్వరరావులున్నారు

మందస : మట్టి గణేష్ బొమ్మలతో పర్యావరణాన్ని పరిరక్షించుకునే వారమవుతామని మండల టిడిపి అధ్యక్షులు వ్యక్తి లింగరాజు అన్నారు. శుక్రవారం మందస పట్టణంలో గ్లో సంస్థ ఆధ్వర్యంలో మట్టి వినాయకుని ప్రతిమలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడేందుకు అందరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి లబ్బ

రుద్రయ్య టీఎస్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి దేవాసిస్ పండా మందస తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ముంజేటి చంద్రశేఖర్ పట్టణ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గార కృష్ణారావు మాజీ ఎంఈఓ గువ్వాడ లక్ష్మీనారాయణ సురేష్ కుమార్ రథో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కొర్నాన నాగేశ్వరరావు బర్ల కృష్ణారావు మెట్ట మహేశ్వరరావు బోరగాపు శంకర్రావు మామిడి చిరంజీవి కిరణ్ కుమార్ బెహరా బొడ్డపాటి సాయి సాసుమాల శివ రేగు సుధీర్ సాసు మాల వెంకటేష్ కొర్నాన మురళి కోర్రాయి శ్రీను శ్రీ కలువమ్మ ఫీలింగ్ స్టేషన్ మేనేజర్ కృష్ణారావు పాల్గొన్నారు.

కవిటి : మండలంలోని లొట్టిపుట్టుగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఇంచార్జ్ ఉపాధ్యాయులు సీతం నాయుడు అధ్యక్షతన ఈకో ఫ్రెండ్లీ గణేష్ పేరిట చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాబోయే గణేష్ ఉత్సవాలలో మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలని తెలియజేశారు. మట్టి వినాయక విగ్రహాలను వల్ల నీటి కాలుష్యం జరగదని బయట మార్కెట్ లో దొరికే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వల్ల నీటి కాలుష్యం జరిగి చాలా వరకు జలచర జీవులు చనిపోతాయని తెలియజేసారు. అనంతరం విద్యార్దులు చేసిన మట్టి వినాయక విగ్రహాలతో ర్యాలీ నిర్వహించి, గ్రామం లో వున్న విద్యార్థుల తల్లితండ్రులకు మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్దులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సరుబుజ్జిలి : గణేశుని ఉత్సవాలంటే యువత ముందుంటారు. కుర్రాలంతా కలిసికట్టుగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తారు. చందాలు పోగుచేసి ఘనంగా ఉత్సవాలు నిర్వహించేందుకు ప్రయత్నిస్తారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం వలన యువతలో మానేజ్మెంట్ స్కిల్స్ దృడప డతాయని, భవ్యసూత్ లో మంచి టీం లీడర్స్ అయ్యే అవకాశం ఉంటుందని మేధావులు తెలిపుతన్నారు. అయితే ప్రస్తుతకాలంలో యువత మొబైల్స్ కి మరియు సోషల్ మీడియా కు బానిసలై ఇటువంటి కార్యక్రమాల నిర్వహణకు ముందుకు రావటం లేదని అనేక సర్వేలు తెలియపరుస్తున్నాయి. ప్రస్తుతం మండలం లోని వివిధ గ్రామాలలో గణేశుని ఉత్సవాల నిమిత్తం గణేశుని మండపాలు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్నాయి.

పారిశుద్ధ్య పనులు పటిష్టంగా చేయాలి

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలో పారిశుద్ధ పనులు పటిష్టంగా చేయాలని ఎంపీడీవో సీహెచ్.లక్ష్మీబాయి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక టౌన్ తోపాటు మండలంలోని తలగాం, రావివలస తదితర గ్రామాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వర్షాలు కురవడంతో సీజనల్ వ్యాధులు, విషజ్వరాల రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో పారిశుద్ధ్య, క్లోరినేషన్ చర్యలను పటిష్టంగా చేయాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. మండలంలో ఏ ప్రదేశాలలో కూడా చెత్త నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. రోడ్లపై చెత్తను పారబోసిన వారిని గమనించి అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో కెవివి జగన్నాధరావు, పంచాయతీ కార్యదర్శులు ఉమ, బాబూరావు పాల్గొన్నారు.

కూటమి పార్టీల్లో అధిపత్య పోరు..?

విశాలాంధ్ర-పలాస: పలాస నియోజవర్గంలో టిడిపి, కూటమి పార్టీల మధ్య అధిపత్య పోరు ప్రారంభమైందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. తలో దారిలో పార్టీ నేతలు పయనిస్తుండడంతో ఆయా పార్టీ శ్రేణుల మధ్య గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. పలాస నియోజకవర్గానికి చెందిన ఒక జనసేన నాయకుడి వ్యవహార శైలి వలన టిడిపి జనసేన పార్టీల మధ్య నిశ్శబ్ద యుద్ధం జరుగుతున్నదని తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పలాస నియోజకవర్గానికి చెందిన ఒక నాయకుడిని సమన్వయకర్తగా నియమించారు. ఎన్నికల అనంతరం జనసేన పార్టీకి సంబంధించి ఏ నాయకుడిని కూడా పార్టీ పదవిలో నియమించలేదు. అయితే సమన్వయకర్తగా చెప్పుకుంటున్న ఆ నాయకుడు ఆయనతో పాటు మరో నాయకుడిని వెంట వేసుకొని నియోజవర్గాల గ్రామాల్లో తిరుగుతూ జనసేనకు తానే నాయకుడినని తన మాటే అధినాయకుని వద్ద చెల్లుతుందని చెబుతూ పత్రికలకు ఫోజులిస్తుంటాడు. జనసేన పార్టీలోనే మూడు ముక్కలాటగా ముగ్గురు నాయకులు అప్పుడప్పుడు సమస్యలపై స్పందిస్తూ కేవలం ప్రకటనలకే పరిమితం అవుతున్నారని అపవాదు కూడా ఉంది. దీంతో జన సైనికుల్లో ఎవరు తమకు నాయకుడో, ఎవరి నాయకత్వంలో పనిచేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. పలాస ఎమ్మెల్యే గా గౌతు శిరీష ఎన్నికైన తర్వాత నుండి కూటమి ధర్మాన్ని పాటిస్తూ వస్తున్నారు. అయితే ఒకరిద్దరు కూటమి నాయకుల చర్యల వలన ఆమెకు కూడా మింగుడు పడటం లేదని తెలుస్తోంది. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యేగా ఆమె కృషి చేస్తున్నా కొంతమంది కూటమి నాయకుల ప్రవర్తన వలన అభాసు పాలవుతున్నామని టిడిపి వర్గాల్లో చర్చనీయాంశం అవుతుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వజ్రపుకొత్తూరు మండలం పూడి లంక గ్రామానికి వెళ్లే ఉప్పుటేరు రహదారిపై వంతెన నిర్మాణానికి సాధ్యసాధ్యాలను పరిశీలించేందుకు పలాస ఆర్డిఓ భరత్ నాయక్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి గురువారం ఆ ప్రాంతాన్ని సందర్శించారు. అయితే ఉప్పుటేరుపై వంతెన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు నిధులు మంజూరు చేయలేదు. టెండర్లు కూడా పిలవలేదు. వంతెన నిర్మాణానికి సుమారు నాలుగు కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అధికారులు అంచనా వేయడంతో ఎంత మేరకు ఖర్చు అవుతుందో తెలుసుకోనేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో ఆ ప్రాంతానికి వెళ్లారు.వంతెన నిర్మాణం అవశ్యకతపై గతంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష రాజధాని అమరావతి స్థాయిలో ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ విషయమై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి కూడా తీసుకువెళ్లారు. ఈ వ్యవహారం సజావుగా సాగుతున్న సమయంలో వంతెన నిర్మాణం పై జనసేన పార్టీ కృషి చేసిందని ఆ క్రెడిట్ తమకే దక్కుతుందని నియోజవర్గ స్థాయి నాయకుడు ప్రకటనలు ఇవ్వడంతో దీనిని ఖండించవలసిన పరిస్థితి పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కు దాపురించింది. పూడి లంకపై వంతు నిర్మాణం కోసం అక్కడ ప్రజలు దశాబ్దాల తరబడి ఆశతో ఎదురుచూస్తున్నారు.రాజకీయ పార్టీలు దశాబ్దాల తరబడి హామీలు ఇస్తున్నారు తప్ప ఆచరణ సాధ్యం కాని పరిస్థితి. ఇక్కడ వంతు నిర్మాణానికి నిధులు మంజూరు కాలేదు. టెండర్ ప్రక్రియ జరగలేదు. ఇంకా అధికారుల పరిశీలన అంచనా దశలోనే వంతెన కథ ఉంది. ఈలోగా జనసేన నాయకుడు నాలుగు కోట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంజూరు చేసినట్లు ప్రకటించడంతో దీనిని ఎమ్మెల్యే గౌతు శిరీష జనసేన పార్టీ నాయకుని పేరు పెట్టకుండా వేరేగా ఖండించారు. తాను కూటమి ప్రభుత్వ పరంగా వంతెన నిర్మాణం కోసం ఉపముఖ్యమంత్రి కి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందించానని ఇంకా నిధులు మంజూరు కాలేదని అన్నారు. అభివృద్ధి ఎక్కడ జరిగిన ప్రభుత్వపరంగా జరుగుతుందని ఎమ్మెల్యే శిరీష స్పష్టం చేశారు.

రూ. 1.15 లక్షలు చెక్కు అందజేత

విశాలాంధ్ర-పలాస: విజయవాడ పరిసర ప్రాంతాల వరద బాధితులను ఆదుకునేందుకు పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ మెప్మా సిబ్బంది ముందుకు వచ్చారు. పలాస మెప్మా ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు అండగా నిలిచేందుకు తమ వంతుగా రూ. 1.15 లక్షలు చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు మోహన్, సిఓ బాలరాజు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదం జరగక ముందే నివారణ చర్యలు తీసుకోవాలి

విద్యార్థులు తల్లిదండ్రులు ప్రజలు డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం శ్వేతా చలపతి స్కూల్ ,కృష్ణ థియేటర్ రోడ్డు, మార్కెట్ నుండి వెళ్లే రోడ్డు,మూడు రోడ్లకు మధ్యలో ఉన్న పాత కరెంట్ బంక్ ట్రాన్స్ఫారం ప్రమాదకరంగా పొంచి ఉందని పలువురు విద్యార్థులు తల్లిదం డ్రులు, ప్రజలు భాందోళన చెందుతున్నారు. శు క్రవారం సాయంత్రం వర్షంతో అప్పుడే స్కూల్ విడిచిపెట్టిన టైం ట్రాఫిక్ జామ్ లో స్కూల్ పిల్లలు, పాదచారులు,వాహనదారులు, ఒక్కసారిగా రావడంతో ట్రాఫిక్ జామ్ అయింది.కరెంటు స్తంభాలు పట్టుకొని పిల్లలు వెళు న్న పరిస్థితి ఏర్పడింది విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రమాదప అంచుల్లో ఉన్నప్పుడే అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలు జరగకుండా ఉంటాయని విద్యార్థులు తల్లిదండ్రులు ప్రజలు కోరుతున్నారు.

ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లాలో వివిధ శాఖలలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ ఉద్యోగులకు జీతాలను వెంటనే చెల్లించాలని ఏపీ కాంటాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా శాఖ అధ్యక్షులు గండిపిల్లి మహేంద్ర బాబు కోరారు. జిల్లాలో వివిధ శాఖలలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ ఉద్యోగులకు దాదాపు ఆరు, ఏడు నెలల నుండి జీతాలు చెల్లించలేదని, వచ్చే తక్కువ జీతాలు కూడా సకాలంలో చెల్లించనందున సదరు ఉద్యోగులు అప్పుల భాదలు తాళలేక తీవ్ర మనోవేదనకు గురవతున్నారని వాపోయారు. కావున ఔట్ సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించి వారికీ జీతాలు చెల్లించాలని కోరారు.

వాకర్స్ గ్రూప్ సభ్యులైన టీచర్స్‌కు సన్మానం

విశాలాంధ్ర -నరసన్నపేట: పట్టణంలో మారుతీనగర్‌లో గురువారం రాత్రి వాకర్స్ గ్రూప్ సభ్యులకు టీచర్స్ డే సంధర్భంగా ఘనంగా సన్మానం చేశారు. శ్రీనివాస ల్యాబ్ ప్రొప్రైయిటర్, నూక బాలకృష్ణ, ధర్మాన జగన్మోహనరావు, అల్లు రాజు, పి.సింహా చలం, పి.ఆదినారాయణ, జి.రాము ఆధ్వర్యంలో 12మంది ఉపాధ్యాయులకు శాలువ కప్పి, పుష్పగుచ్ఛమందించి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, నూక బాలకృష్ణ, ధర్మాన జగన్మోహనరావు మాట్లాడుతూ వాకర్స్ గ్రూప్ ఐక్యతకు ఇది నిదర్శనమని, భవిష్యత్తులో వచ్చే కష్ట,సుఖాల్లో మనందరం పాలుపంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు, పి.రామకృష్ణ, పాగోటి రామచంద్రరావు, బి.వైకుంతరావు, బమ్మిడి శ్రీరామమూర్తి, బి.రామదాస్, ఎం.లక్ష్మీనారాయణ, సిహెచ్.వెంకటేష్, పి.రమేష్, ఆర్.అప్పారావు, కె.ప్రకాష్, పి.సురేష్, ఆర్.అప్పలస్వామి తదితరులు వున్నారు.

మట్టి గణపతి ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించండి

విశాలాంధ్ర-పొందూరు: మట్టి గణపతి ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించండి తాడివలస ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బల్ల కంటయ్య మరియు నేషనల్ గ్రీన్ కోర్ క్లస్టర్ సమన్వయ కర్త పూజారి హరిప్రసన్నలు అన్నారు. వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతి ప్రతిమలను పూజించే విధంగా గ్రామాల్లో అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థులచే మట్టి వినాయక విగ్రహాలను తయారు చేయించి వారికి బహుమతులను ప్రకటించారు. పాఠశాల స్థాయి నుంచే పర్యావరణ పరిరక్షణకు చేపట్టాల్సిన అన్ని అంశాల గురించి అవగాహన కలిగి సమాజంలో స్ఫూర్తి నింపాలని కోరారు. పుట్టిన రోజు సందర్భంగా మొక్కలను నాటి సంరక్షణ చేయడం, ఉపాధ్యాయ దినోత్సవం వంటి సందర్భాల్లో మొక్కలను బహుమతులుగా అందజేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పర్యావరణాన్ని సమతుల్యంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మెట్ట అనంతభట్లు, సాయికుమార్, రాజేంద్రప్రసాద్, రాంబాబు, అప్పలనాయుడు, వేణుగోపాల్, గున్నేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అక్కయ్య కోనేరు చుట్టూ పారిశుధ్య పనులు

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: మండలంలోని సింధువాడ పంచాయితీలో రెండు రోజులుగా వైస్ ఎంపీపీ గోవింద వెంకట శివానంద మూర్తి పర్యవేక్షణలో గ్రామ సర్పంచ్ కామేశ్వరి ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ సిబ్బంది ముమ్మరంగా పారిశుధ్య పనులు నిర్వహించారు. గురువారం సింధువాడ మరియు విరమల్లి పేట గ్రామాలలో రహదారులు శుభ్రపరచటం మరియు కాలువల పూడికతీతలు చేయగా శుక్రవారం సింధువాడ గ్రామంలోని అక్కయ్య కోనేరు చుట్టూ పేరుకుపోయిన చెత్తకుప్పలు తొలిగించారు. జేసీబీ సహాయంత చెత్తను ట్రాక్టర్ల ద్వారా జనసంచారం లేని ప్రాంతాలలో డంపింగ్ చేస్తున్నట్లు సిబ్బంది తెలియ పరిచారు.

నారాయణవలసలో ప్రారంభమైన అభివృద్ధి పనులు

స్కూల్ ముందు రెడ్ మెటల్ వేసిన దృశ్యం

విశాలాంధ్ర-నరసన్నపేట: మండలం కరగాం పంచాయితీ నారాయణవలస గ్రామంలో అభివృద్ధి పనులకు వెలమ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ ఛైర్మన్ ప్రతినిధి, పంచాయితీ సర్పంచ్, పంగ బావాజీనాయుడు శ్రీకారం చుట్టారు. గ్రామంలో ఇంటి ఇంటి కొళాయిల నిర్మాణంలో జరిగిన పనులు కారణంగా రహదారులు, స్కూల్ భవనం ముందు నడకదారి గోతులమయంగా మారిన విషయం పాఠకులకు తెలిసిందే, అయితే వీటిని పూడ్చేందుకు, స్కూల్ వద్ద రహదారిని సరిచేసేందుకు రెడ్ మెటల్ లోడ్లను వేయటం జరిగింది. ఈ సంధర్భంగా పంచాయితీ సర్పంచ్, బావాజీనాయుడు మాట్లాడుతూ వారం రోజుల్లోగా నారాయణవలస గ్రామంలో స్కూల్ ముందు గుంతలను కప్పి, రహదారులను, మురికి కాలువ పనులను పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ వార్డు మెంబర్లు, వెలమల రమణయ్య, వాన శ్రీరాములు ఉన్నారు.

సీతం కళాశాలలో మట్టి గణపతి విగ్రహాలు,పూజా పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలలో వినాయకచవితి సందర్భంగా పర్యావరణ హితముగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. కళాశాల డైరెక్టర్ డా. మజ్జి శశిభూషణరావు ప్రజలకు పర్యావరణ పరిరక్షణకు తమవంతు భాధ్యతగా అందరు మట్టి గణపతి విగ్రహాలను పూజించాలనే ఉద్దేశముతో 1500 మట్టి విగ్రహాలను, వినాయక వ్రతకల్ప పూజా పుస్తకాలను కళాశాల సిబ్బందికి, విద్యార్థులకు పంచిపెట్టారు. సుఖసంతోషాలతో అందరు ఈ వినాయకచవితిని జరుపుకోవాలని ఆకాంక్షించారు. దీనిలో భాగంగా మట్టి విగ్రహాలను పూజిద్దాము పర్యావరణాన్ని రక్షిద్దాం అని అందరు నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. డి. వి. రామమూర్తి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, ఇతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.